ADITYA BIRLA
UltraTech

Birla White
WALLSEAL
Waterproof Putty

# బిర్లా వైట్ వాల్‌సీల్ వాటర్‌ప్రూఫ్ పుట్టీ

## అన్నిటి కన్నా తెల్లని గోడలని ఇస్తుంది
## నీటి ప్రతి దాడినీ ఆపుతుంది



# అన్నిటి కన్నా తెల్లని గోడలని ఇస్తుంది నీటి ప్రతి దాడినీ ఆపుతుంది





బిర్లా వైట్ వాల్‌సీల్ వాటర్‌ప్రూఫ్ పుట్టీ అనేది 2x వాటర్ రెజిస్టెన్స్ ఇంకా యాక్టివ్ జర్మన్ సిలికాన్ పాలిమర్స్ గల వైట్ సిమెంట్ ఆధారితమైన పుట్టీ. ఇది ప్లాస్టర్/కాంక్రీట్ ఇంకా మోర్టార్ గోడల ఉపరితలాల మీద టాప్‌కోట్ పెయింట్ లేదా డిస్టెంపర్ పూసే ముందు దృఢమైన ఆధారం సమకూర్చి, మీ గోడలని నీటి నుంచి కాపాడుతుంది.

## వాటర్‌ప్రూఫ్ పుట్టీ ఎందుకు?



2X వాటర్ రెజిస్టెన్స్



యాక్టివ్ జర్మన్ సిలికాన్ పాలిమర్స్



మరింత ఎక్కువ తెల్లదనం







## వినియోగానికి అవకాశాలు

ఈ ఉత్పత్తిని ముఖ్యంగా లోపలి గోడల మీదే కాక వర్షం నీరు, చెమ్మ ఇంకా తడి దాడికి గురి అయ్యే సిమెంట్ ఆధారితమైన ప్లాస్టర్/కాంక్రీట్/మోర్టార్ గోడల వంటి బయటి ఉపరితలాల మీద కూడా పూయవచ్చు.

## బిర్లా వైట్ వాల్‌సీల్ వాటర్‌ప్రూఫ్ పుట్టీని పూసేందుకు చర్యలు

### స్టెప్ 1:

ఎమరీ పేపర్, పుట్టీ బ్లేడ్ లేదా వయర్ బ్రష్‌తో ఉపరితలం నుంచి మురికి, ధూళి ఇంకా జిడ్డు మొదలైనటువంటి వదులుగా అంటుకొని ఉన్న పదార్థాలన్నిటినీ తొలగించండి.

### స్టెప్ 2:

నున్నదనం, ఉపయోగ సౌలభ్యం, కవరేజ్ ఇంకా హెచ్చైన అంటుకొనే శక్తి విషయంలో అతి శ్రేష్ఠమైన సమర్థత పొందడానికి "బిర్లా వైట్ వాల్‌సీల్ వాటర్‌ప్రూఫ్ పుట్టీని" పూసే ముందు అడుగుతట్టుని తడిపి ఉంచండి. ముందుగా తడపటం అనేది బ్రష్‌తో, హోస్ పైప్ స్ప్రేతో చేయవచ్చు లేదా మగ్‌తో/క్యాన్‌తో నీళ్ళు జల్లి చేయవచ్చు. బిర్లా వైట్ వాల్‌సీల్ వాటర్‌ప్రూఫ్ పుట్టీని పూస్తున్నప్పుడు ఉపరితలం తడిగా ఉండేలా నిశ్చితపరడం చాలా ముఖ్యం.

### స్టెప్ 3:

1 కేజీ బిర్లా వైట్ వాల్‌సీల్ వాటర్‌ప్రూఫ్ పుట్టీని 36–38% శుభ్రమైన నీటిలోకి (1 కేజీ పుట్టీ + 360–380 మిలీ నీరు) మెల్లమెల్లగా పోసి ఏకరీతిగా ఉండే పల్చని ముద్ద తయారు చేయండి. క్రీమీ చిక్కదనాన్ని పొందడానికి ఉత్తమంగా మెకానికల్ స్టిరర్‌తో (3–5 నిమిషాల పాటు) మిక్సింగ్ చేస్తే  మంచిది. మేలైన ఫలితాలు పొందడానికి మిశ్రమాన్ని 5 నిమిషాల వరకు అలాగే ఉంచండి. తయారు చేయబడిన మిశ్రమాన్ని 3:00 నుంచి 3.30 గంటల్లోగా ఉపయోగించాలి.

### స్టెప్ 4:

బాగా మిక్స్ చేసిన తరవాత, బిర్లా వైట్ వాల్‌సీల్ వాటర్‌ప్రూఫ్ పుట్టీ మొదటి కోట్‌ని పుట్టీ బ్లేడ్‌తో ముందుగా తడిపిన గోడ/అడుగుతట్టు ఉపరితలం మీద ఏకరీతిగా పూయండి. పూస్తున్నప్పుడు అడుగుతట్టు ఉపరితలం ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటిగ్రేడ్ మించకుండా ఉండేలా నిశ్చితపరచండి.

### స్టెప్ 5:

పుట్టీ మొదటి కోట్‌ని ఆరనిచ్చిన తరవాత, వదులుగా అంటుకొని ఉన్న పదార్థాలని తొలగించడానికి ఉపరితలాన్ని తడి స్పాంజ్‌తో సున్నితంగా లేదా పుట్టీ బ్లేడ్‌తో అతి సౌమ్యంగా రుద్దండి.

### స్టెప్ 6:

ఉపరితలాన్ని కనీసం 3–4 గంటల వరకు ఆరనిచ్చి, బిర్లా వైట్ వాల్‌సీల్ వాటర్‌ప్రూఫ్ పుట్టీ రెండవ కోట్‌ని పూయండి. ఉపరితలాన్ని పూర్తిగా ఆరనివ్వండి.

**స్టెప్ 7:**
టాప్‌కోట్ పెయింట్/డిస్టెంపర్ పూసే ముందు ఉపరితలాన్ని 24 గంటల వరకు ఆరనిస్తే మంచిది (ఉపరితలం పూర్తిగా ఆరేలా నిశ్చితపరచండి – అది వాతావరణ స్థితులపై ఆధారపడి ఉంటుంది).

**స్టెప్ 8:**
పుట్టీ ఆఖరి కోట్‌ని గరుకైన ఎమరీ పేపర్‌తో రుద్దకుండా ఉంటే మంచిది; దాని వల్ల బిర్లా వైట్ వాల్‌సీల్ వాటర్‌ప్రూఫ్ పుట్టీ నీటి నిరోధక శక్తి చెడిపోగలదు. అయితే, ఎటువంటి పెయింట్‌ని/ డిస్టెంపర్‌ని పూసే ముందు మిట్టపల్లాలను/పెచ్చులను పోగొట్టవలసిన అవసరం ఉంటే, మెరిసే తెల్లని ఉపరితలం పొందడానికి ఉపరితలాన్ని 500 కన్నా తక్కువ కాని అతి సన్నని వాటర్-ప్రూఫింగ్ ఎమరీ పేపర్‌తో సున్నితంగా లెవెల్ చేయండి.

**మొత్తం రెండు కోట్ల మందమూ అత్యధికంగా 1.5 మిమీ లోపుగానే ఉండాలి.**
**పెయింట్ పూసే ముందు ప్రైమర్ అవసరం లేదు.**

## సాంకేతిక పరామితులు

| సీ.నం. | సాంకేతిక పరామితులు | ప్రత్యేక లక్షణాలు | పరీక్ష పద్ధతి |
|---|---|---|---|
| 1. | *కవరేజ్ (చె.అ./కేజీ) (శ్రేష్ఠమైన నున్నని ఉపరితలంపై) | 16-19 | ఇన్ హౌస్ |
| 2. | పాట్ లైఫ్ (గంటలు) | 3.0-3.5 | ఇన్ హౌస్ |
| 3. | టెన్సైల్ స్ట్రెంత్ @28 రోజులు (ఎన్/మిమీ2) | ≥1.0 | ఈఎన్ 1348 |
| 4. | వాటర్ కేపిలరీ అబ్సార్ప్షన్ (మిలీ), 30 నిమి @28 రోజులు | ≤0.3 | కార్స్టెన్ ట్యూబ్ |
| 5. | కంప్రెసివ్ స్ట్రెంత్ @28 రోజులు (ఎన్/మిమీ2) | 3.5-7.5 | ఈఎన్1015-11 |
| 6. | బల్క్ డెన్సిటీ (గ్రా/సెమీ3) | 0.90-1.10 | ఇన్ హౌస్ |

*ఈ విలువ నున్నని ఉపరితలంపై; అయితే ఇది ఉపరితలం టెక్స్చర్‌ని బట్టి మారవచ్చు.

**హెచ్చరికలు:**
- పుట్టీ మిశ్రమాన్ని మింగితే అది చాలా హానికరమైనది; అంచేత కడుపులోకి వెళ్ళినట్లైతే, వెంటనే వైద్యునితో సంప్రదించండి. బిర్లా వైట్ వాల్‌సీల్ వాటర్‌ప్రూఫ్ పుట్టీని పిల్లలకి అందకుండా ఉంచాలి.
- బిర్లా వైట్ వాల్‌సీల్ వాటర్‌ప్రూఫ్ పుట్టీని ఉపయోగిస్తున్నప్పుడు మంట పుట్టినా, అది తగ్గకుండా అలాగే ఉన్నా దాన్ని తక్షణమే ఎక్కువ నీళ్ళతో బాగా కడిగి, వెంటనే వైద్యునితో సంప్రదించండి.

## చెయ్యవలసినవి:

- గోడ ఉపరితలంపై వదులుగా అంటుకొని ఉన్న మురికి లేకుండా ఉండేలా నిశ్చితపరచండి.
- బాగా అంటుకోడానికీ, మెరుగైన విస్తరణకీ గోడల్ని/ఉపరితలాల్ని ముందుగా తడపడం తప్పనిసరైనది.
- ఉపయోగించే ముందు బాగా కలపండి.
- చల్లగా, పొడిగా ఉన్న చోట చేర్చిపెట్టండి.
- పూసేటప్పుడు సంరక్షక గాగుల్స్ పెట్టుకోండి. కళ్ళలోకి పడితే వెంటనే ఎక్కువ నీళ్ళతో బాగా కడిగి, వైద్యునితో సంప్రదించండి.
- స్యాండింగ్ ఇంకా ఉపరితలాన్ని సిద్ధం చేసేటప్పుడు, ధూళిని పీల్చకుండా ఉండేందుకు సరైన నోస్ మాస్క్ ఉపయోగించవలసిందని సిఫారసు చేయబడుతోంది.
- బిర్లా వైట్ వాల్‌సీల్ వాటర్‌ప్రూఫ్ పుట్టీని పిల్లలకి అందకుండా ఉంచాలి.

## చెయ్యకూడనివి:

- నిర్దేశించినదాని కంటే ఎక్కువ నీరు పొయ్యకండి.
- పుట్టీని నేరుగా వదులుగా అంటుకొని ఉన్న/మురికి ఉన్న గోడ ఉపరితలానికి పూయకండి.

**బిర్లా వైట్ - అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ వారి యూనిట్,**
**గ్రౌండ్ ఫ్లోర్, అహురా సెంటర్, 82, మహాకాళి కేవ్స్ రోడ్,**
**ఎమ్.ఐ.డీ.సీ. ఆఫీస్ దగ్గర, అంధేరీ (తూర్పు ), ముంబయి, మహారాష్ట్ర 400 093.**

Website: www.birlawhite.com | Toll Free No.: 1800 11 1717
www.facebook.com/BirlaWhiteCement | twitter.com/BirlaWhite